"ఇదిగో ఓసారిలా వస్తావు" వంట గది బయట నుండే భార్యను పిలిచాడు బలరామయ్య.

"ఏమిటి?" అంటూ బయటకు వచ్చింది పార్వతమ్మ చేస్తున్న వంట సగంలో వదిలి.

"ఉత్తరం వచ్చింది" ముభావంగా చెప్పాడు.

"ఎక్కడ్నుంచో చెప్పనిదే నాకెలా తెలుస్తుందండీ" అందావిడ.

"అదే చెఱుకువాడ వాళ్ళు రాశారు. మ..మ్మాయి నచ్చిందిట. జాతకాలు కూడ బాగున్నాయిట. ఈ నెల 20న తాంబూలాలు పుచ్చుకుందాం, మీకు కూడా అంగీకారమయితే తెలియ చెయ్యమని రాశారు." అన్నాడాయన ఉత్తరంలోని సంగతులు భార్యకు చెపుతూ.

"అయ్యో, మీ ఇల్లు బంగారంకాను. సంతోషం కల్గించే ఈ శుభవార్తను ఇలాగేనా చెప్పటం?"

"..డుకొండల వాడా, తండ్రీ ఇన్నాళ్ళకి నా మొర ఆలకించావా" అని దేముడి గది వైపు తిరిగి దణ్ణం పెట్టిందావిడ ఆనందంగా.

"ఆ దణ్ణాలు తర్వాత కానీ, ముందు నే చెప్పేది విను. కట్నం ఇరవై వేలు, పై ఖర్చు ఓ పదిహేను వేలు, వెఱసి ముప్పై అయిదు వేలు అవుతుంది. వున్న క్షణాన అంత డబ్బు – మాట పూర్తి చెయ్యలేక ఆగిపొయ్యాడు.

"ఎందుకండీ అలా డీలా పడిపోతారు. మన డబ్బు పెద్దాడి దగ్గర ఉందిగా, ఎప్పుడు అవసరం వస్తే అప్పుడు అడగండి, ఇస్తాను అన్నాడా లేదా?

"అన్నాడనుకో. కానీ ఈ మధ్య ఒకటి రెండుసార్లు ఈ విషయం గురించే రాశాను. మళ్ళీ వాడి దగ్గర్నుంచి జవాబే లేదింతవరకు."

"ఆ, వుద్యోగాల హడావిడిలో పొద్దున్న పోయి రాత్రికి వస్తాడు. వాడికి తీరుబడి వుండక రాసి వుండడు. దుర్గ పెళ్ళి కుదిరిందని వివరంగా రాయండి. వాడే డబ్బు పట్టుకుని చక్కా వస్తాడు.

భార్య ఆలోచన ఆయనకు నచ్చినట్టుగా లేదు.


"పోనీ ఓసారి స్వయంగా వెళ్ళొస్తే బాగుంటుందేమో" అన్నాడు సలహా కోసం భార్య ముఖం వైపు చూస్తూ.

"మహరాజల్లే వుంటుంది. తాంబూలాలకి కూడా ఆట్టే టైము లేదు. ఈ ఉత్తరాలకన్నా మనిషి వెళ్ళటమే నయం."

"అయితే వడ్డించెయ్యి మరి. రెండు గంటలకు బస్సుంది" అన్నాడు దణ్ణెం మీది తువ్వాలు అందుకుంటూ.

"నాదెంత మీరు స్నానం చెయ్యటమే తరువాయి" అంది వంట గదిలోకి వెడుతూ.

* * *



# గుడ్డివాడు

## మాడుగుల కృష్ణకుమారి

రిక్షా దిగుతున్న తండ్రిని చూసి తెల్లబోతూ "ఏమిటి నాన్నా హఠాత్తుగా ఇలా వచ్చారు?" అన్నాడు సత్యం.

"ఏమండీ వచ్చాను లేరా. అవును పిల్లలు కోడలు ఏరీ కనపడరే?" అన్నాడాయన చెప్పులు వదులుతూనే.

"విమల లోపల వుంది. పిల్లలింకా కాలేజి నుంచి రాలేదు."

"ఏం మామయ్యా కులాసాగా వున్నారా?" అని ప్రశ్నిస్తూనే మంచి నీళ్ళు అందించింది కోడలు.

ఆఁ ఆఁ అంటూనే మంచినీళ్ళు అందుకున్నాడు.

త్రాగటం పూర్తి చేసి కండువాతో ముఖం తుడుచుకుని "దుర్గ పెళ్ళి కుదిరిందమ్మా" అన్నాడాయ.

"అలాగా చాలా సంతోషం" అంది విమల.

"తండ్రి ఎందుకు వచ్చాడన్న విషయం పూర్తిగా అర్థం అయింది సత్యానికి.

"విమలా నాకూ, మా నాన్నగార్కి కాఫీ ఇచ్చి త్వరగా వంట చెయ్యి అన్నాడు భార్యని.

కాఫీ త్రాగుతూనే కబుర్లు చెపుతున్నాడుసత్యం.

ముసుగులో గుద్దులాట అనవసరం అనుకున్న బలరామయ్య తను వచ్చిన విషయం బయట పెట్టాడు.

"ఇంత త్వరలో చెల్లాయి పెళ్ళి కుదురుతుందని అనుకోలేదు నాన్నా, అందుకే ఆ డబ్బుతో పైన ఓ రెండు గదులు వేయిద్దామని నిన్ననే ఐరన్ సిమెంటు తెప్పించాను. పెద్దగా పిల్లలకు నేనేం పెట్టలేక పోయినా, చెరో వాటాగా వుంటే, భవిష్యత్తులో వాళ్ళకి ఆసరాగా వుంటుందని నా అభిప్రాయం. ఆ డబ్బు ఇవ్వనని మాత్రం మీరు అనుకోవద్దు. ఎప్పటి కయినా ఇచ్చేస్తాను. ఇప్పుడు మాత్రం నన్నిబ్బంది పెట్టకండి."

చావు కబురు చల్లగా చెప్పాడు.

ఇప్పుడున్న అవసరానికి ఎప్పుడో డబ్బిస్తానంటు న్నాడు కొడుకు.

ఆ మాటలు వింటున్న బలరామయ్యకు నోట మాటే రాలేదు.

చేష్టలుడిగిన వ్యక్తిలా వుండిపోయాడు.

సత్యం కొడుకులిద్దరూ కాలేజి నుంచి వస్తూనే కాఫీ త్రాగి హడావిడిగా తయారయి మళ్ళీ బయటకు వెళ్ళిపోయారు.

"ఎక్కడికిరా? అన్నాడాయన కొడుకుని.

"షార్టు హ్యాండుకి నాన్నా. టైపు, షార్టు హ్యాండు వుంటే భవిష్యత్తులో ఉద్యోగాలకి అట్టే శ్రమపడ నక్కర్లేదు."

"అవునులే" అన్నాడాయన ఏదో ఆలోచిస్తూ.

అన్యమనస్కంగానే భోజనం ముగించాడు.

పడుకున్నాడన్న మాటేగానీ నిద్ర రాకపోగా ఆలోచనలు గతం వైపు మళ్ళాయి.

## ఆడపిల్ల

ప్రతి
ఆడపిల్ల
ఓ స్వాతి
చినుకు!
మంచి
మగవాడనే
ఆల్చిప్పలో
ఆ చినుకు
పడినపుడే
ఆమె జీవితం
మంచి ముత్యమై
భాసిస్తుంది.

–గిడుగు లక్ష్మీదత్

## గుడ్డివాడు

ముగ్గురు ఆడ పిల్లలు, ఇద్దరు మగ పిల్లలతో ముచ్చటయిన సంసారం బలరామయ్యది. చదువులు పూర్తవగానే ఉద్యోగాలతో పాటే పెళ్ళిళ్ళు కూడా చేసుకుని చెరో వూరు వెళ్ళిపోయారు కొడుకులిద్దరూ.

సర్వీసులో వుండగానే ఇద్దరి ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేశాడు.

మిగిలింది మూడవ కూతురు దుర్గ.

ఆ పిల్ల డిగ్రీ పూర్తవటము, బలరామయ్య రిటైర్ కావటము ఏక కాలంలో జరిగినాయి.

సర్వీసు పూర్తి అయినందుకు మొత్తంగా ఓ యాభై వేలు చేతికి వచ్చాయి.

పది వేల రూపాయలు ఖర్చు పెట్టి ఇంటి మీద పెంకు మార్పించి మైనర్ రిపేర్లు చేయించాడు.

మిగిలింది కూతురి పెళ్ళి నిమిత్తం బ్యాంకిలో వేశాడు.

పాతిక వేలు కూతురి పెళ్ళికి ఖర్చయినా, మిగిలిన దాంట్లో తనకే అక్కర వచ్చినా కొడుకులను అడక్కుండా జీవితం గడపాలన్నది ఆయన నిర్ణయం.

తన అనంతరం ఇల్లు కొడుకులకి వచ్చేలా విల్లు కూడా రాయాలనుకున్నాడు. హఠాత్తుగా ఓ రోజు వచ్చిన సత్యం-

"ఇల్లు కట్టుకోవటాన్కి మా ఆఫీసు వాళ్ళు లోను ఇస్తారు, కానీ ఆ డబ్బు చేతికి వచ్చేసరికి ఓ పది రోజులైనా పడుతుంది. మార్కెటులో కలప రేటు రేపట్నుంచి పెరిగిపోతోంది. అర్జంటుగా కలప కొనాలి. ఓ యాభై వేలు సర్దండి నాన్నా లోను రాగానే ఇచ్చేస్తాను" అని జాలిగా అడిగాడు.

కొడుకలా అడుగుతాడని వూహించని బలరామయ్యకు ఏం చెప్పాలో తెలియక-

"అది దుర్గ పెళ్ళికని వేసిన డబ్బురా సత్యం" అన్నాడు.

"నాకా సంగతి తెలుసు నాన్నా లోను డబ్బు చేతికి రావటం తరువాయి మీ డబ్బు మీకిచ్చేస్తాను. సరేనా" అన్నాడు నమ్మకంగా.

ఇంకేం మాట్లాడలేక అప్పటికప్పుడు బ్యాంకికి వెళ్ళి నలభై వేలు డ్రా చేసి తీసుకువచ్చి కొడుక్కిచ్చాడు.


త్వరలోనే డబ్బు తప్పకుండా ఇచ్చేస్తానని చెప్పి వెళ్ళిన కొడుకు మళ్ళీ ఆ వూరి ముఖం కూడ చూడలేదు.


దుర్గకి సంబంధాలు చూడడం మొదలు పెట్టాడు బలరామయ్య.

ఆ మిషతోనే ఒకటి, రెండుసార్లు సత్యానికి వుత్తరాలు రాస్తే-

పెళ్ళి కుదరగానే చెప్పండి డబ్బు ఇచ్చేస్తాను అని బదులు రాశాడు.

ఒకటి నచ్చితే మరొకటి నచ్చక మూడేళ్ళ తరువాత ఈ సంబంధం ఖాయం అయ్యింది. ఏ మనిషికయినా పుచ్చుకునేటప్పుడున్న, ఆందోళన ఇచ్చేటప్పుడు వుండదని కొడుకు ద్వారా మరోసారి



# సంస్కృతంలో హరికథాగానం చేసే కుమారి ఉమామహేశ్వరి

కుమారి దాలిపర్తి ఉమామహేశ్వరి సంస్కృతంలో హరికథాగానం చేసి పేరు తెచ్చుకున్న పాతికేళ్ళ యువతి. గత నవంబరులో ఉజ్జయినిలో జరిగిన అఖిల భారత కాళిదాస ఉత్సవాలలో సంస్కృతంలో 'కుమార సంభవం' హరికథాగానం చేసి ప్రశంసలని అందుకున్నారు.

మచిలీపట్నానికి చెందిన కుమారి ఉమామహేశ్వరి తమ 12వ ఏటనే హరికథాగానం చెయ్యటం మొదలు పెట్టారు. కర్నాటక సంగీతంపై ఆమెకిగల అభిరుచే హరికథాగానంపై ఆసక్తి కలిగించింది. అనంతరం ఆమె రాజ మహేంద్రవరం సమీపానగల కపిలేశ్వరపురంలోని హరికథా పాఠశాలలో చేరి నాలుగేళ్ళు అధ్యయనం చేసారు. హరికథాగానంలో పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా పొందారు. సంస్కృత, తెలుగు భాషలలో 16 హరికథలు చెప్పగల ప్రజ్ఞాశాలి ఈమె.

ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు అన్ని ముఖ్యమైన దేవస్థానాలలో హరికథాగానం చేశారు. ఆకాశవాణి, దూరదర్శన్ కార్యక్రమాలలో ఈమె అనేకసార్లు కథాగానం చేసారు. విదేశాలలో పర్యటించారు. కౌలాలంపూర్‌లో జరిగిన ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొన్నారు.

కుమారి ఉమామహేశ్వరిని ఇటీవల కొవ్వూరులోని పురుషోత్తమ ధర్మ ప్రచార సభవారు ఘనంగా సన్మానించారు.

–(ఒ. వి.)



రుజువయ్యిందాయనకు.

మర్నాడు ఉదయమే తిరుగు ప్రయాణం అవుతున్న తండ్రితో పెళ్ళికి ముహూర్తం పెట్టగానే తనకి తెలియ చెయ్యమని లేకపోతే శలవు దొరకటం కష్టమని చెప్పాడు సత్యం.

* * *

ఏలూరులో వున్న చిన్న కొడుకు శివం ఇంటికి వచ్చాడు బలరామయ్య. దుర్గ పెళ్ళి కుదిరిందని చెప్పగానే ఎంతో సంతోషించారు కొడుకు, కోడలు.

"ఏమ్మా ఒంట్లో తేలికగా వుంటోందా?" అన్నాడాయన గర్భవతిగా ఉన్న చిన్న కోడల్ని.

"బాగానే వుంటోంది మామయ్యా" అంది ఎంతో నమ్రతగా.

కొడుకుని అడగాలంటే అభిమానం అడ్డు వచ్చినా కూతురు కళ్ళ ముందు మెదలటంతో అడగక తప్పింది కాదాయనకు.

"ప్రస్తుతానికి నాదగ్గరంత డబ్బు లేదు నాన్నా బుజ్జిగాడి పేరమున్న ఫిక్సెడ్ డిపాజిట్ పది వేలు ఇప్పుడప్పుడే మెచూర్ కాదు అర్థాంతరంగా తీస్తే

## గుడ్డివాడు

వడ్డీ నష్టం. నా దగ్గర విడిగా ఓ అయిదు వేలు వుంది కానీ, ఆ డబ్బు లలితకి డెలివరి కాగానే పుట్టిన వాళ్ళ పేర్న వెయ్యటాన్కి వుంచాను. అది ఆడ పిల్లయితే మరి ముఖ్యం. పిల్లతో పాటే డబ్బు కూడా ఎదిగి వచ్చి దాని పెళ్ళి నాటికి అవసరపడుతుంది. నీకు తెలుసా నాన్నా ఇప్పుడు ఓ కొత్త స్కీము వచ్చింది. ఇలా అప్పుడు ఒకర్ని అడిగే అవసరం వుండదు."

చెప్పు పుచ్చుకుని కొట్టినట్టుగా చెప్పాడు శివం.

ఏం మాట్లాడకపోతే బాగుండదని ఆహా! అలాగా నాకు తెలియదురా అన్నాడు అమాయకంగా.

శివం వుండమని బలవంత పెట్టినా వినకుండా పని వుందని రాత్రికి రాత్రి తిరుగు ప్రయాణం అయ్యాడు.

నిప్పుల కొలిమిలా వుంది బలరామయ్య మనసు. తనకన్నా తను కన్న బిడ్డలు ఎంత ఎత్తుకి ఎదిగిపోయారు చదువు పూర్తి కాకుండానే బిడ్డల బవిష్యత్తును ఆశించి వాళ్ళు ఏ విషయానికి బాధ పడకూడదని కూడూ నిదకు తహ తహలాడే ఒక కొడుకు పుట్టి వేలెడయినా లేని బుజ్జిగాడికి పుట్టబోయేది ఆడో మగో తెలియకపోయినా వాళ్ళ బవిష్యత్తు అందంగా వుండాలన్న తపనతో పునాదులు వేసే మరో కొడుకు

కొడుకులతో పోల్చి చూస్తే తను నిజంగా ఎచ్చివాడు

రేపో మాపో పెళ్ళి చేయాల్సిన ఎదిగిన కూతురుండి కూడా దాని బవిష్యత్తును గుర్తించ లేని తను నిజంగా గుడ్డివాడు ఆ అందకారంలోనే కొడుక్కి డబ్బిచ్చాడు డబ్బుండి యాచకుడిగా మారాడు నా అనే దాంట్లో ఇంత స్వార్థ ముంటుందని కొడుకుల వల్ల మొదటిసారిగా అనుబవ పూర్వకంగా రుజువయ్యింది ఆయనకు

* * *

ఎవండి వెళ్ళిన పనయ్యిందా పెద్దాడు డబ్బిచ్చాడా? అని ఆతృతగా అడుగుతున్న పార్వతమ్మ బర్త చెప్పిన విషయం విని నివ్వెఱపోయింది

కన్న బిడ్డలు ఇంత కఠినంగా వుంటారని ఎనాడూ అనుకోలేదండి అలా చేస్తాడన్న విషయం తెలుసుంటే ఆ డబ్బు ఇచ్చేవాళ్ళమే కాదు అంది కోపంగా

లేదు పార్వతీ! కన్న కొడుకే కదా రేపు నేపోయాక కొరివి పెట్టి కాల్చేది వాడేనన్న మమకారమే నాచేత వాడికా డబ్బు ఇప్పించిందేమో అన్నాడు బారంగా

అయ్యో! శుక్రవారం పూట ఆ అపశకునం మాటలేమిటండి అంది పార్వతమ్మ బాదగా పైట చాటునున్న సూత్రాలను కళ్ళకద్దుకుంటూ

అపశకునం మాటలు కాదే పిచ్చిదానా నేనన్న మాటలు అక్షర సత్యాలు కొడుకులు నేర్పిన అనుబవపు పాఠాల్తో మూసుకున్న నా కళ్ళు ఇప్పుడు పూర్తిగా తెరుచుకున్నాయి నేను కన్న బిడ్డ బాగుండటమే నాక్కావలసింది అందు కోసం ఏం చెయ్యాలన్నా వెనకాడను

నా బవిష్యత్తును ఏం చేశావు నాన్నా అని దీనంగా నీళ్ళు నిండిన కళ్ళతో ఎదురుగా నిలబడ్డ కూతుర్ని చూడగానే ఆయన కడుపు తరుక్కుపోయింది

లేదమ్మా కన్న తండ్రిగా నీకే లోటూ రానియ్యను నీ పెళ్ళి ఘనంగా జరిపిస్తాను అన్నట్టుగా కూతురి తలను మృదువుగా నిమిరాడు

చెప్పులు వేసుకుంటున్న బర్తను

భోజనమయినా చెయ్యకుండా ఎండ వేళ ఎక్కడికండి బయలుదేరారు? అనడిగిన బార్యకు సమాధానంగా

ఇల్లు బేరం పెట్టానన్న విషయం కరణంతో చెప్పి తాంబూలాలకి రమ్మని పెళ్ళివార్కి ఉత్తరం రాసి పోస్టు చేసి వస్తాను అని దృఢంగా పలికిన ఆయన మాటలకు అవాక్కయిపోయింది పార్వతమ్మ

కూతురి భవిష్యత్తును ఆలోచించి స్థిర నిర్ణయానికి వచ్చిన భర్త వెడుతున్న వైపే నీళ్ళూరిన కళ్ళతో చూస్తూండిపోయింది □